# Training cum  Awareness program on Jal Shakti Abhiyan

SAIRD-KVK,Gaddipally  Organized  awareness cum training program on Jal Shakti Abhiyan program at  on 29/07/2022 at KVK. B.Lava Kumar SS& H (I/c) highlighted the importance of organizing Jala shakti Abhiyan activities among the farmers and students on the theme of catch the rain where it falls and when it falls. Also advised the farmers to take up the activities like water conservation and water saving, rain water harvesting, renovation of traditional water bodies, watershed development intensive afforestation etc. Later Ch.Naresh, SMS- Horticulture briefed about Jala shakti Abhiyan activities through PPT presentation. D.Adarsh Scientist PP ,Smt.N.Sughandhi, PA Home Science, farmers and RAWE students attended the program.





**Press Clippings**

# జలశక్తి అభియాన్‌పై శిక్షణా కార్యక్రమం

గరిదేపల్లి - జ్యోతిన్యూస్



గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జలశక్తి అభియాన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్టు కేవీకే ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి లవకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ఐదు దశలలో చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మూడవ విడత కార్యక్రమంలో భాగంగా ప్రజలు భాగస్వామ్యంతో చేపట్ట వలసిన వివిధ రకాల పనులైనటువంటి ఇంటి పై కప్పు వర్షపు నీటి సంరక్షణ కట్టుడు, నీటి సంరక్షణ గుంటలు, చెక్ డ్యామ్ నిర్మాణం, బోరుబావుల పునరుద్ధరణ, పురాతన బావులు పూడికతీత, చెరువుల పూడిక తీత, వరదల నుండి సాగు భూములను రక్షించుట వంటి వివిధ అంశాలపై రైతులకు వివరించారు. కేవికే శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంలో భాగంగా ప్రజలు నీటి సంరక్షణ, వినియోగంపై అవగాహన కల్పించడం, ప్రతి గ్రామానికి, మండలానికి, జిల్లాకి నీటి సంరక్షణ ప్రణాళికను తయారు చేసుకోవడం, ఈ ప్రణాళిక ప్రకారం వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలలో అనుమ తించిన నీటి సంరక్షణ పనులను ప్రజలు భాగస్వామ్యంతో చేపట్టాలని తెలిపారు. నీటి సంరక్షణ పనిలో ప్రతి వ్యక్తి చురుకుగా పాల్గొనేలా స్థానిక ప్రజలను ప్రేరేపించడంలో గ్రామ సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎన్.సు గంధి, డి. ఆదర్శ్,రైతులు,బిఎస్సిఅగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేవీకేలో జలశక్తి అభియాన్‌పై అవగాహన

గరిడేపల్లి, జూలై 29 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో జలశక్తి అభియాన్‌పై రైతులు, విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ మాట్లాడుతూ ఇంటి పైకప్పు వర్షపు నీటి సంరక్షణ కట్టుడు, నీటి సంరక్షణ గుంతలు, చెక్ డ్యాం నిర్మాణం, బోరు బావుల పునరుద్ధరణ, పురాతన బావుల పూడికతీత, వరదల నుంచి సాగు భూములు రక్షించుట వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నీటి సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలా తీసుకుంటునే నీటి వనరులు పెరిగి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, డి.ఆదర్శ్, ఎన్.సుగంధి, 32మంది రైతులు, 43మంది బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త నరేష్

గరిడేపల్లి : ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని కేవీకే శాస్త్రవేత్త సీహెచ్ నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్డిపల్లిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జలశక్తి అభియాన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి పైకప్పుపై వర్షపు నీటి సంరక్షణ, నీటి సంరక్షణ గుంటలు, చెక్ డ్యామ్ నిర్మాణం, బోరుబావుల పునరుద్ధరణ, పురాతన బావుల పూడికతీత, చెరువుల పూడికతీత, వరదల నుంచి సాగు భూముల రక్షణ వంటి అంశాలపై రైతులకు వివరిం